

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను సక్రమంగా ఉపయోగించుకోవాలి

మిర్యాలగూడ ప్రతినిధి (వాయిస్ టుడే) మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక విశ్వకర్మ ట్రైనింగ్ సెంటర్ ను బీజేపీ మిర్యాలగూడ నియోజకవర్గం ప్రభారి గోగిరెడ్డి లచ్చిరెడ్డి సందర్శించి ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన కల్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలకేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని వాటిని సక్రమంగా ప్రజలు ఉపయోగించుకున్నప్పుడే పథకం యొక్క లక్ష్యం నెరవేరుతుందని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ట్రైనింగ్ లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఎవరికి కూడా ఎవరికి లంచాలు ఇవ్వద్దని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చిలుకూరు శ్యామ్, BJYM జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, మండల పార్టీ అధ్యక్షులు జానకిరామ్ రెడ్డి, బీజేవైఎంపట్టణ ప్రధాన కార్యదర్శి మేడి నవీన్ పాల్గొన్నారు.



## పూలే అంబేద్కర్ 4వ జాతర కరపత్రం విడుదల

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా, మార్చ్ 26: జడ్చర్ల /బాలానగర్ మండలం లో పూలే అంబేద్కర్ 4వ జాతర ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరిసనోల్ల బాలరాజ్ మాదిగ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నెల 27న అంబేద్కర్ కళాభవన్ లో పూలే అంబేద్కర్ 4వ జాతర పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది.జాతరకు సంబంధించిన కడపత్రాలు విడుదల జాతరకు ప్రొఫెసర్ జానపద కళాకారులు మేధావులు మరియువిధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారు కావున పూలే అంబేద్కర్ జీవిత చరిత్ర వారు చేసిన సేవలను వివరిస్తూ రాత్రంతా ఆట ఆట మాటతో జాతర కొనసాగుతుంది జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల బహుజనులు మరియు వివిధ సంఘాల నాయకులు పూలే అంబేద్కర్ జాతర కార్యకర్తలు జాతరకు వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి తెలియపరుస్తున్నాం ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ 4వజాతర జిల్లా ఉపాధ్యక్షులు ఆరేళ్ల యాదయ్య, టీఎంఆర్పిఎస్. నాయకులు ఉండిత్యాల వెంకటయ్య, ఎం చంద్రయ్య కల్లెం మల్లేష్, బి చంద్రయ్య నర్సింలు రాములు తదితరులు పాల్గొని పాల్గొన్నారు

## ఎన్నాళ్లకెన్నాళ్లకు.. శివయ్యకు నిత్య జలాభిషేకం

### రామప్ప ఆలయంలో సోమసూత్రం పునరుద్ధరణ



ములుగు, మార్చి 26: సూర్యుడు నమస్కార ప్రియుడు.. విష్ణువు అలంకార ప్రియుడు.. శివుడు అభిషేక ప్రియుడు అంటారు. అయితే.. ప్రపంచ వారసత్వ కట్టడంగా ప్రఖ్యాతిపొందిన రామప్ప దేవాలయంలో కొలువుదీరిన రుద్రేశ్వరుడికి మాత్రం కొన్నేళ్లుగా పరిపూర్ణమైన అభిషేకాలు జరగడం లేదు. నిత్య జలాభిషేకానికి అవసరమైన సోమసూత్రం లేకపోవడమే ఇందుక్కారణం..! అంటే అభిషేక జలాలను బయటకు పంపే వ్యవస్థ లేదు. ఈ సమస్యను పురావస్తు శాఖ పరిష్కరించింది. ఆలయ గర్భగుడిలో డ్రిల్లింగ్ చేసి.. సోమసూత్రానికి మరమ్మతు చేయించింది. అభిషేక జలాలు బయటకు వెళ్లే వ్యవస్థను ఏర్పాటు చేసింది. కాకతీయులు 1213లో రామప్ప దేవాలయాన్ని నిర్మించారు. గర్భగుడిలో శివలింగం ఎత్తుగా ఉంటుంది. రామలింగేశ్వరుడి పేరుతో వందల ఏళ్లుగా ఈ శివలింగానికి నిత్యపూజలు జరిగేవి. నిజానికి గర్భాలయంలో దీపం వెలుగుతో అవసరం లేకుండా నిర్మాణాన్ని జరిపారు. అంటే.. సూర్యకిరణాలు ఆలయ స్తంభాలపై పడి, పరావర్తనం చెంది గర్భగుడిలోకి ప్రవేశిస్తాయి. చారిత్రక ఈ ఆలయానికి నిజాం హయాంలో చివరిసారి పూర్తిస్థాయిలో మరమ్మతులు జరిగాయి. అయితే.. అప్పట్లో నిత్యపూజలు జరగలేదు. 2001లో పాలంపేట వాసులు శివలింగానికి పునఃప్రాణప్రతిష్ట చేయించారు.

### ఎలుకలు.. చీమలే కారణం..!

ఈ ఆలయంలోని సోమసూత్రం (అభిషేక జలం బయటకు వెళ్లే వ్యవస్థ) కొన్నేళ్లక్రితం దెబ్బతిన్నది. ప్రసాదాల కోసం వచ్చే ఎలుకలు, చీమల కారణంగా సోమసూత్రం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. దీంతో.. అభిషేకాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్రముఖుల పర్యటనలు, ప్రత్యేక రోజులు, పర్వదినాల్లో మాత్రమే అభిషేకాలు చేసేవారు. కేంద్ర ప్రభుత్వం 'ప్రసాద్' పథకంలో భాగంగా రామప్ప ఆలయాభివృద్ధికి రూ.60 కోట్లను కేటాయించింది. సోమసూత్రం పునరుద్ధరణను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పదిరోజుల క్రితం పనులను ప్రారంభించింది. గర్భాలయ గోడకు డ్రిల్లింగ్ చేసి.. అభిషేక జలాలు బయటకు.. అక్కడి నుంచి 15 మీటర్ల దూరం దాకా వెళ్లేలా పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. దీంతో.. ఆ పరమశివుడికి నిత్యాభిషేకాలు చేసుకునే భాగ్యం భక్తులకు దక్కింది.

## ప్రభుత్వ విప్ ఐలయ్య ఆధ్వర్యంలో

# ఆలేరు ఎంతో అభివృద్ధి



భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజాపాలనకు వందరోజులు ప్రజా నాయకునికి 100ప్రశ్నలు అనే అంశంతో భువనగిరి లోని న్యూ దిప్తి హొటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వనికి వారదిగా ఉన్న మీడియా మిత్రుల నుండి సుమారు 117 ప్రశ్నలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని అడిగారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పలు అంశాలను వివరించారు. ఆలేరు నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద 11 కోట్ల 39 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేశామని, ఆలేరు నియోజకవర్గంలో 15 కోట్లతో కొలనుపాక వయా జైన్ టెంపుల్ నుండి బచ్చన్నపేట డబుల్ లైన్ రోడ్డు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.ఆలేరు పట్టణంలోని 3.5 కోట్లతో కొలనుపాక రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పై ప్రత్యేక చొరవ తీసుకొని వేగవంతం చేయడం,డి ఎం ఎస్ 2 ద్వారా రెండు కోట్ల 36 లక్షల రూపాయలతో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అంగన్వాడీ కేంద్రాలు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు.

ఎస్ డి ఎఫ్ నిధుల కింద కోటి 80 లక్షల రూపాయలతో నియోజకవర్గంలోని గ్రామాలకి మంచినీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా కొత్త బోర్లు మోటర్లు,మంచినీటి పైప్లైన్లు మంజూరు చేయడం,ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలతో రాజాపేట మండలం రఘునాథపురం, బసంతపూర్ గ్రామాలలో ఇండ్ల పై నుండి వెళ్తూ గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న కరెంట్ లైన్లను మార్పించడానికి నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.బొమ్మలరామారం మండల ప్రజల చిరకాల కోరిక ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న జగదేవపూర్ పిడబ్ల్యు రోడ్డు టూ చీకటిమామిడి వయా వడపర్తి ఆర్ అండ్ బి డబుల్ లైన్ రోడ్డును 18 కోట్లతో మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు.

తుర్కపల్లి మండలంలో ఎస్టీ ఎస్డీఎఫ్ నిధుల కింద 3 కోట్లతో జంగారెడ్డి కుంట తండా నుండి గుజ్జవానికుంట తండా, పొట్టి మర్రి తండా నుండి నాగాయపల్లి వరకు బీటీ రోడ్డు పనులు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని,మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ పనులు వేగవంతం చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా తాత్కాలికంగా భువనగిరి పాత కలెక్టరేట్లో మెడికల్ కాలేజి నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని,ఆలేరు నియోజకవర్గంలో 10 కోట్ల నిధులతో చెక్ డ్యాములు కట్టడానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హెచ్ఎండిఏ నిధులు 20 కోట్లకు ప్రతిపాదనలు పంపగా, వాటికి ఆమోదం లభించిందని, త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. తుర్కపల్లి మండలంలో ఎస్టీ ఎస్డీఎఫ్ నిధుల కింద 3 కోట్లతో జంగారెడ్డి కుంట తండా నుండి గుజ్జవానికుంట తండా పొట్టి మర్రి తండా నుండి నాగాయపల్లి వరకు బీటీ రోడ్డు పనులు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని,మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ పనులు వేగవంతం చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.ఆలేరు నియోజకవర్గంలో 10 కోట్ల నిధులతో చెక్ డాములు కట్టడానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హెచ్ఎండిఏ నిధులు 20 కోట్లకు ప్రతిపాదనలు పంపగా, వాటికి ఆమోదం లభించింది త్వరలో ఆ పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. యాదగిరిగుట్టలో రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన బాధితులకు 185 మందికి కొండ కింద షాపులు కట్టి వాటికి పట్టా సర్టిఫికెట్లు ప్రదానం చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గ పరిధిలో 50 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లకు ప్రపోజల్స్ తయారు చేసి పంపడం జరిగిందని, అదేవిధంగా 120 కోట్లతో ఆర్ అండ్ బి శాఖకు చెందిన రోడ్లు ప్రపోసల్స్ పంపించడం జరిగిందని,ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధుల కింద తుర్కపల్లి మండలంలో ధర్మారం టు బిలియా తండా వయా కాశర్ల గడ్డ తండా రోడ్డుని రెండున్నర కోట్లతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో తుర్కపల్లి మండలంలో మంచిరోని మామిల్లు, దయంబడ్డ తండా, ఆత్మకూరు మండలంలోని మోదుగుకుంట గ్రామంలో, రాజాపేట మండలం పుట్టగూడెం తండాలో సెల్ఫోన్ సిగ్నల్స్ లేక ప్రజల ఇబ్బందులను గమనించి ప్రత్యేకంగా సంబంధిత అధికారులతో మాట్లాడి టవర్స్ వేయడానికి అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు.

గత 100 రోజుల ప్రజా పాలనలో ఆలేరు నియోజకవర్గం లోని 112 గ్రామాలు పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. మీడియా మిత్రులు ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా గంజాయి ని నిర్మూలన చేపట్టాలని కోరగా పోలీస్ అధికారులతో మాట్లాడి ఎక్కడ కూడా గంజాయి లేకుండా చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు ఇస్తామన్నారు.మీడియా మిత్రులకు వారి వారి మండలాల్లో రెవెన్యూ అధికారుల తో మాట్లాడి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఎలక్షన్ కోడ్ అంతనరం నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెనిద్ర చేసి ప్రజల సమస్యలు తెలుస్కుంటానని తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాలను నిర్మూలిస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆలేరు నియోజకవర్గ లోని అన్ని మండలాల మీడియా ప్రతి నిధులు పాల్గొన్నారు.

# సింగరేణిలో బీఆర్ఎస్‌కు షాక్!

**పార్టీతో 21ఏళ్ల అనుబంధాన్ని తెంచుకున్న టీబీజీకేఎస్..**

**ఇకపై స్వతంత్ర సంఘంగా వ్యవహరించాలని నిర్ణయం**

**ఏప్రిల్‌లో నూతన కమిటీల ఏర్పాటు**

**లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసకు నష్టం**




వరంగల్, మార్చి 26: కోల్‌బెల్ట్‌లో గులాబీ పార్టీకి భారీ షాక్ తగిలింది. 21 ఏళ్లుగా సింగరేణిలో బీఆర్ఎసకు అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఇకపై స్వతంత్రంగా వ్యవహరించాలని సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆ పార్టీతో ఉన్న అనుబంధాన్ని తెగదెంపులు చేసుకుంది. ఈ మేరకు ఈ నెల 23వ తేదీన పెద్దపల్లి జిల్లా రామగుండంలో టీబీజీకేఎస్ కీలక నేతలు, ఆ సంఘం ప్రధానకార్యదర్శి రాజిరెడ్డి అధ్యక్షతన సమావేశమయ్యారు. ఇక నుంచి బీఆర్ఎసతో సంబంధం లేకుండా, స్వతంత్ర సంఘంగా ముందుకు వెళ్లాలని తీర్మానించారు. ప్రస్తుతం సింగరేణిలో హిందూస్థాన్ మజ్దూర్ సంఘ్ (హెచ్ఎంఎస) స్వతంత్రంగా వ్యవహరిస్తుందని, ఆ సంస్థలాగే టీబీజీకేఎసను కూడా రాజకీయ నీడ పడకుండా కార్మిక సమస్యల కోసం పోరాడే సంఘంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. టీబీజీకేఎసకు ఇన్నాళ్లూ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఢిల్లీ మద్యం విధానం కేసులో జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ పరిణామం నేపథ్యంలో, వచ్చే నెలలో ఏ రాజకీయ పార్టీ నేతలతో సంబంధం లేకుండా నూతన కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకీ మద్దతు ఇవ్వకూడదని తీర్మానించారు. అయితే పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్‌కు మాత్రం మద్దతు ఇవ్వాలని కొందరు కార్మికులు చేసిన సూచనకు సమావేశంలో సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. కొప్పుల ఈశ్వర్ సింగరేణి కార్మికుడిగా ప్రస్థానం ప్రారంభించి టీబీజీకేఎస్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన దృష్ట్యా ఆయనకు మాత్రం రాజకీయాలకతీతంగా మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటి వరకూ టీబీజీకేఎస్ ప్రధానకార్యదర్శిగా ఉన్న రాజిరెడ్డి చైర్మన్‌గా, మరో 11మంది సభ్యులుగా తాత్కాలిక కమిటీని నియమించారు. ఈ కమిటీ నేతృత్వంలో కోల్‌బెల్ట్ అన్ని ఏరియాల్లో వచ్చే నెలలో నూతన కమిటీలు వేయనున్నారు.

### బీఆర్ఎసకు భారీ కుదుపే

సింగరేణిలో ప్రధాన కార్మిక సంఘాల్లో ఒకటిగా ఉన్న టీబీజీకేఎస్.. లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎసను వీడటం ఆ పార్టీకి భారీ షాక్‌గానే రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. వరంగల్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం ఎంపీ స్థానాల పరిధిలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లే కీలకం. ఈ ప్రాంతాల్లో బీఆర్ఎసకు కూడా సింగరేణి కార్మికుల్లోనే బలమైన నేతలు, కార్యకర్తలున్నారు. అటువంటప్పుడు, టీబీజీకేఎస్ దూరం కావటం వల్ల బీఆర్ఎసకు ఎన్నికల్లో భారీగా నష్టం జరిగే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. 2003 నుంచి ప్రతీ ఎన్నికల్లో బీఆర్ఎసకు మద్దతుగా టీబీజీకేఎస్ నేతలు ప్రచారం చేశారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోగానే, 2023 డిసెంబరులో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ పోటీ చేయకుండా బీఆర్ఎస్ అధిష్ఠానం అడ్డుపడటాన్ని సంఘం శ్రేణులు జీర్ణించుకోలేకపోయాయి. బీఆర్ఎస్ నుంచి విడిపోవటానికి ఇదొక ప్రధాన కారణమని సమాచారం.

### ఇక నుంచి స్వతంత్రంగా వ్యవహరిస్తాం

'సింగరేణిలో ఇక నుంచి స్వతంత్రంగా వ్యవహరిస్తాం. ఏ పార్టీకి అనుబంధంగా పని చేయం. బీఆర్ఎసతో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్నాం. సింగరేణి కార్మికుల సంక్షేమమే ఎజెండాగా కొనసాగుతాం' అని టీబీజీకేఎస్ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వటం లేదని, పెద్దపల్లిలో మాత్రం సింగరేణి మాజీ కార్మికుడు, టీబీజీకేఎస్ వ్యవస్థాపక సభ్యుడైనందున కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా పని చేస్తామని చెప్పారు.

### 21 ఏళ్ల దోస్తానా..

సింగరేణిలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఆధిపత్యం ఉన్న సమయంలో 2003 జనవరి 27న గోదావరిఖనిలో ప్రొఫెసర్ జయశంకర్ చేతుల మీదుగా టీబీజీకేఎస్ ఆవిర్భవించింది. తెలంగాణ సాధనే లక్ష్యంగా ఎన్నో ఉద్యమాలు చేసిన కార్మికులు కోల్‌బెల్ట్ ఏరియాలో బీఆర్ఎస్ బలోపేతంలో కీలక పాత్ర పోషించారు. 2003, 2007లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ ఓడిపోయింది. 2012, 2017లో జరిగిన ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ ఎన్నికైంది. కానీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కార్మికుల సమస్యలను పట్టించుకోవటం లేదంటూ టీబీజీకేఎసపై విమర్శలు వచ్చాయి. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైన క్రమంలో.. డిసెంబరులో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ పోటీ చేయకుండా గులాబీ నేతలే అడ్డు పడ్డారు. దీనికి నిరసనగా టీబీజీకేఎస్ కీలక నేతలు రాజిరెడ్డి, వెంకట్రావు, మల్లయ్య తదితరులు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించినా గులాబీ అధిష్ఠానం పట్టించుకోలేదు. దీంతో గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ నామమాత్రంగా మిగిలిపోయింది. ఇప్పుడు ఏకంగా బీఆర్ఎస్ నుంచే విడిపోయి, స్వతంత్రసంఘంగా ప్రస్థానాన్ని కొనసాగించటానికి నిర్ణయం తీసుకుంది.




## ఆడిస్తానంటూ తీసుకెళ్లి.. రెండేళ్ల బాలికపై అత్యాచారం

**యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోరం**

**నిలోఫర్‌లో చిన్నారి.. పరిస్థితి విషమం**

**పోలీసుల అదుపులో నిందితుడు**

చౌటుప్పల్ రూరల్, మార్చి 26: అతడు పొరుగున ఉండే యువకుడు. పైగా పరిచయస్తుడు కూడా. రోజూ ఇంటికొచ్చి రెండేళ్ల పాపను ఎత్తుకొని ఆడిస్తుంటాడు. ఆ రోజూ వచ్చి పాపను కాసేపు ఆడించి తీసుకొస్తాని చెబితే ఆ తల్లి ఎందుకు అనుమానిస్తుంది? అయితే ఆ యువకుడు దుర్మార్గానికి ఒడిగట్టాడు. బాలికను ఓ నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడు. కాసేపటికి ఏడ్చుకుంటూ వచ్చిన చిన్నారికి రక్తస్రావం అవుతుండటంతో తల్లిదండ్రులు గుర్తించి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో ఈ ఘటన జరిగింది. బాలికను హైదరాబాద్‌లోని నిలోఫర్‌కు తరలించారు. బాధిత బాలిక పరిస్థితి విషమంగా ఉంది. సీఐ అశోక్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. యూపీకి చెందిన 22 ఏళ్ల శివ దండుమల్కాపురంలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తూ అక్కడే పరిశ్రమకు చెందిన ఓ గదిలో ఉంటున్నాడు. యూపీలో శివ గ్రామానికే చెందిన దంపతులు అదే పరిశ్రమలో పనిచేస్తూ అక్కడే గదిలో ఉంటున్నారు. శివ రోజూ ఆ దంపతుల రెండేళ్ల బాలికను ఎత్తుకొని ఆడించేవాడు. సోమవారం సాయంత్రం చిన్నారిని ఎత్తుకొని ఆడిపిస్తానని తల్లికి చెప్పి పరిశ్రమ సమీపంలోని ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. తర్వాత పాపను ఇంటి సమీపంలో వదిలి వెళ్లిపోయాడు. ఏడుస్తూ వచ్చిన చిన్నారిని చూసి తల్లి కంగారుపడింది. కుమార్తె అత్యాచారానికి గురైనట్లు తెలుసుకొని భర్తకు సమాచారమిచ్చింది. ఘటనపై మంగళవారం తెల్లవారుజామున దంపతులు, పోలీసులకు ఫిర్యాదుచేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు.